Regd. No. H/NR 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 27-10-1978

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
ఫోన్ : 649
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీయబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 43

నెల్లూరు
శ్రీనివాసమహల్ లో
ప్రతిరోజు
11-30 నుండి 2 గంటలవరకు
ఒక హిందీచిత్రం
ప్రదర్శింపబడును
- డిస్ట్రిబ్యూటర్సు -
రాజశ్రీ (ప్రై) లిమిటెడ్
విజయవాడ.

# అసంతృప్తి వర్గీయులమీద చెన్నారెడ్డిగారి సమ్మోహనాస్త్రాలు!

ఇప్పుడు అందరిదృష్టి చిక్‌మగలూరు మీద లగ్నమైవుంది. ఆ ఎన్నికప్రభావం రాజకీయాలపై ప్రస్ఫుటంగా ఉండగలదని పరిశీలకులు ఊహిస్తున్నారు. దానివల్ల రాష్ట్రకాంగ్రెసు రాజకీయాలలో రంగులు మారే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. ఇందిరాగాంధీయేగెలిస్తే, రాష్ట్ర రాజకీయాల్లో ఇంతదాకా 'అసంభవ'మనుకొంటున్న కొన్ని పరిణామాలు 'సంభవం' కావచ్చునని పరిశీలకుల ఊహ. ఇప్పుడు హైదరాబాదులో వీస్తున్న గాలులనుబట్టి ఈ ఊహ సరైనదేననిపిస్తుంది.

రాష్ట్రకాంగ్రెసుకు డాక్టర్ చెన్నారెడ్డి ఎదురులేని నాయకుడుగావున్నా, తనను వ్యతిరేకిస్తున్న కొందరికి రాజకీయ పునరావాసం కల్పించడంచూస్తే, చిక్‌మగలూరు ఎన్నికతర్వాత జరగబోయే 'రాజకీయ మహాభినిష్క్రమణ'ను ముందుగానే కొందరు తలపండిన పండితులు ఊహించినట్టు కనిపిస్తుంది. నిన్న మొన్నటిదాకా 'అసమ్మతివర్గీ'యులను అల్లంతదూరంలో నిలిపిమాట్లాడిన ముఖ్యమంత్రిలో ఇప్పుడు పెద్దమార్పే కనబడుతోంది. అసంతృప్తివర్గ ముఖ్యులలో శ్రీ లింగయ్యకు పంచాయితీరాజ్ ఛేంబర్ అధ్యక్షపదవి, మాజీమంత్రి శ్రీ పి. ధర్మారెడ్డికి గృహనిర్మాణ సంస్థ అధ్యక్షపదవి ఇవ్వడం గమనించదగిన

**మా హైదరాబాదు విలేఖరి**

పరిణామం. ఐతే తమను వ్యతిరేకిస్తున్న వారిలో కొందరికి పదవులిచ్చినంత మాత్రాన చెన్నారెడ్డిగారు వారికి లొంగిపోయారని అనుకోడానికి అణుమాత్రమైనా అవకాశంలేదు. దీన్నొక రాజకీయపుఎత్తుగడగానే మనం భావించాలి. కలకలం కల్గిస్తున్న ప్రత్యర్థులకు ఏదో కొంత సంతృప్తి అయినా కల్గించడానికి చెన్నారెడ్డిగారు ఈ విధానాన్ని అనుసరిస్తున్నారని చెప్పవచ్చు. ఇవి సమ్మోహనాస్త్రాలు. సాధారణంగా వీటికి 'ప్రత్యర్థులు' లొంగిపోవడం జరుగుతుంటుంది. చెన్నారెడ్డిగారు కొంత ఆలస్యంగానైనా ఈ అస్త్రప్రయోగం ప్రారంభించడం ఆయనరాజకీయవిజ్ఞతకు నిదర్శనం.

ఇంకా కొందరికి ప్రభుత్వసంస్థల అధిపత్యం ఇవ్వడానికి అవకాశంవుంది. ఉదాహరణకు– మంత్రిహోదాతో సమానమైన మైనింగ్ కార్పొరేషన్, రాష్ట్రపరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్, కొత్తగా ఏర్పడ్డ సాంఘిక సంక్షేమమండలి వంటి సంస్థల అధ్యక్షస్థానాలు, విజయవాడ, గుంటూరు, తెనాలి వగైరా పట్టణాభివృద్ధి సంస్థల అధిపత్యం వగైరా పదవులున్నాయి. వీటితో మరికొందర్ని తృప్తిపరచవచ్చు.

ఈ విధంగా పదవులపంపకాలు జరుగుతున్నా, అసమ్మతివర్గీయుల ధోరణి వేరుగా ఉంది. వ్యక్తిగతంగా పదవులకు ఎగ

–తరువాత 7 వ పేజీలో




SPECIALITIES:

286 Lts. & 165 Lts.

(With automatic defrost and self drainage system)

వెల్లివిరిసే దీపావళికి
అందాలుచిందే లియోనార్డ్

అందరూ మెచ్చేది, ఇంటిల్లపాది ఆనందించే ప్రతి 'లియోనార్డ్' రిఫ్రిజిరేటర్ కొన్నవారికి రూ. 450 విలువచేసే

వోల్టేజి స్టెబిలైజరు ఉచితం

— శుభాకాంక్షలతో —

**Air Frige**

Stockists for BLUE STAR Products

Jonnalagaddavari St., Trunk Road

[Near Radha Cine Theatre]

NELLORE-1.

Specialists in reparing & Servicing of all kinds of Refrigerators, Air Conditioners, Bottle Coolors and Defrigers etc.

# ప్రారంభోత్సవాలు జరిగి రెండుమాసాలు దాటింది- కాలేజిలు ప్రారంభంకాలేదు!

బుచ్చిరెడ్డిపాళెం, పొదలకూరు జూనియర్ కాలేజిలకు ప్రారంభోత్సవం జరిగి రెండుమాసాలు దాటింది; కాని ఈనాటికీ కాలేజిలుమాత్రం ప్రారంభం కాకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.

ఈ రెండు కాలేజిలకు ప్రభుత్వానుమతి సంపాదించినప్పుడు, ప్రారంభోత్సవాల వాగ్దానం చేసిన డబ్బు చెల్లించిన తర్వాత, సిబ్బందిని నియమించి, ఆతర్వాత ప్రారంభోత్సవాలు జరిపివుంటే తెలిసినట్లుండేది. కాని ఆనాడు అదొకవని అనిపించింది; అంతా అయిపోయినట్లే తోచింది. దాంతో కాలేజిల కమిటీవాళ్ళు ఉదాసీనం వహించారు; కాలేజిలా వెనక్కుపోయాయి! డబ్బుకడితేనే కాలేజి మంజూరు, ప్రారంభోత్సవం అని ప్రభుత్వం పట్టుబట్టి వుంటే, ఆ పట్నానంతో, ఆ పూటలో గబగబ తిరిగి విరాళాలు వసూలుచేసి, జమకట్టి వుండేవారు. అట్లాకాకుండా కాలేజిలను మంజూరుచేసి, ప్రారంభోత్సవాలు కూడా జరిపేసినందువల్ల, కాలేజి కృషి కూడా విశ్రాంతిలో పడిపోయాయి!

-కొరవ 11 వ పేజీలో

## వదంతుల వలయంలో ఓబులరెడ్డి విశ్రాంతి!

ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం నుండి 'విశ్రాంతి' కోరి మిరా తన శాఖలను బదిలీ చేయించుకొన్న పిదప యింత జరిగేసరికి మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి భవిష్యత్తు గురించి అనేక వదంతులు దట్టంగా వ్యాపిస్తున్నాయి. ఓబులరెడ్డి అగగ్రశ్రేణియైన మాజీమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఆయన మంత్రి ఈ పదవులను విమార్శం కాక విడుదలకోక, దేవుడిచ్చినవరంగా భావిస్తూ, ఆయనపైన దుష్ప్రచారం సాగిస్తున్నారు. ఓబులరెడ్డిగారి విశ్రాంతి, మంత్రివర్గంనుండి పూర్తి విశ్రాంతని, ఆ సెంట్రి స్పీకరు శ్రీ కొండయ్యగారి మంత్రికావడం ఖాయమని, జిల్లాలో కొందరి ప్రాబల్యం పెరిగినందువల్ల ముఖ్యమంత్రి ఈ శాఖల బదిలీ సూచించాడని, రకరకాల వదంతులు వినవస్తున్నాయి. నిజంమాత్రం మంత్రివర్గానికే తెలియాలి. అంతేగాదు, ఓబులరెడ్డికి బాగా పలుకుబడివున్న గిద్దలూరు, మార్కాపురం

### ఒంగోలు వార్తలు

ప్రాంతాలలో, ప్రస్తుతం అనతా గ్రేడ్ మార్కుతో చెలామణి అవుతున్న మాజీ మంత్రివర్యుడు శ్రీ పిడతల రంగారెడ్డి తిరిగి పాతతీర్థంపుచ్చుకొని అధికారంలోకి వచ్చే అవకాశంకూడా ఉంది.

ఇంతకూ ఓబులరెడ్డిగారి 'విశ్రాంతి' అంతరార్థం ఏమిటన్నది రకరకాల వదం

-కొరవ 10 వ పేజీలో

### జిల్లావార్తలు

జరిగినప్పుడు బ్రహ్మాండం అనుకున్నాము; ఘనాతిఘనంగా ప్రశంసించాము. కాని రెండునెలలు దాటినా కాలేజిల ప్రారంభం కనుచూపుమేరలో లేదంటే, ఇదంతా అరంభశూరత్వమేనా అని అనుకోవలసి వస్తున్నది.

కాలేజిల స్థాపనకు జరిగిన వాగ్దానాల మొత్తం చెల్లించననిదే, ప్రభుత్వం కాలేజిలకు ప్రిన్సిపాల్‌ను ఇతర సిబ్బందిని నియమించదు. వీరు డబ్బు చెల్లించలేదు; వాళ్ళు సిబ్బందిని నియమించలేదు; మధ్యలో, ఇదిగో కాలేజి అదిగో కాలేజి అని జరిగిన పూజింపు ప్రకటనలకు మోసపోయి ఎక్కడా చేరకుండా వీటికోసం కనిపెట్టుకొని వున్న విద్యార్థులు రెంటికీ చెడిన రేవడలు కాబోతున్నారు. అంటే కొందరు విద్యార్థులు ఒకసంవత్సరం సమయాన్ని వ్యర్థం చేసుకోబోతున్నారన్నమాట.

## అక్టోబరు బస్ రూట్లు అంతులేదు!

అక్టోబరు 2 తేదీన ఊరూరికి బస్సన్నారు. ఆర్. టి. సి. నడవలేదుకాబట్టి, రూట్లు ప్రైవేటు ఆపరేటర్లకు ఇస్తున్నామన్నారు. ఇదేదో లాలూచీవ్యవహారమని ప్రతిపక్షం చేత నిందలుకూడా పడ్డారు. ఇంతకొందర పడి, ఇంత హడావిడిచేసి, ఇంతప్రచారం పొంది, ఇచ్చిన రూట్లలో అక్టోబరు 27తేదీ వంటికూడా బస్సులు నడవలేకపోతున్నారంటే ఏమనాలి? ఎవరిదిలోపం అనుకోవాలి?

నెల్లూరు జిల్లాలో కొత్తగా 27 బస్ రూట్ల స్కీము అమలు జరపదలచారు. అందులో రెండు రూట్లను ఆర్. టి. సి. వద్దట్లు తీసుకున్నది; అక్టోబరు 2 తేది బస్సుల ప్రారంభోత్సవం జరుపుకున్నది. ఇందులో ఒకటి మంత్రి జనార్దనరెడ్డి ప్రారంభోత్సవం జరిపిన చౌటపుత్తేడు (చౌటుప్పలపాడుకాదు) రూటు. ఈరూట్లో బస్సు ఒకట్రిప్పు చౌటపుత్తేడుకు, ఒక ట్రిప్పు భద్రకాగొల్లుకు పోతున్నది; గ్రద్ద గుంట వరకు పోవాలటకాని పోవడం లేదట. తమ ఊరికి బస్సు వచ్చినందుకు, తమఊర్లో ఎక్కి నేరుగా నెల్లూరుకు ప్రయాణించే అదృష్టం కలిగినందుకు పై గ్రామాల ప్రజలు పొందిన ఆనందానికి

-కొరవ 10 వ పేజీలో





మీకూ ఇది సంభవించడానికిముందే

బాసలిన్

ఉపయోగించండి

బాసలిన్ నూతనమైన ప్రత్యేక కలుపునాశిని. చేతితో కలుపు తీయించడంకంటే చాలా అమోఘంగా అతి తక్కువ ఖర్చుతో కలుపును మాత్రమే నాశనం చేస్తుంది.

బాసలిన్ పంటకు ఏ విధమైన హాని కలిగించకుండా కలుపు మొక్కలను పైకి రాకుండాజేసి భూమిలోనే నశింపచేస్తుంది. పెరిగే పంటకు పెట్టిన ఎరువును పూర్తిగా వినియోగించుకొనేటట్టు చేస్తుంది. దీనివల్ల మీకు 30% నుండి 50% వరకు అధిక దిగుబడి లభిస్తుంది.




ఒక మిరపకే కాకుండా బాసలిన్ వరి, మరియు వేరుశనగ చేలల్లో కలుపును నాశనం చేయడానికి ఆదర్శకరమైనది. బాసలిన్ ఉపయోగించే విధానము ఇతర వివరాలకు మీ దగ్గరి షా వాలస్ డీలరును సంప్రదించండి.

విక్రయదారులు: Shaw Wallace

BASF ప్రపంచ పరిశోధక తయారీ

Grant SW 38 Tel



మీరు ఎన్నో హొటళ్ళు చూశారు-
ఎన్నిటిలోనో విడిదిచేశారు.
కాని ఏదీ పూర్తి తృప్తి నివ్వలేదు.
ఏదోలోపం- ఏదోకొరత.
సంపూరత్వం అన్నదొక
గగనకుసుమంగా మిగిలిపోతూంది.
ఆ ఆకాశ కుసుమాన్ని అందివ్వడమే
మా లక్ష్యం.

అందుకే-

# హొటల్ సింహపురి

ఇందులో అన్నీ ప్రత్యేకతలే. విశాలమైన గదులున్నాయి. మంచి ఫోమ్ పడకలు, కుషన్‌సోఫాలు ఉన్నాయి. అన్ని గదుల్లోనూ నిత్యం సంగీత ఝరి ప్రవహిస్తుంటుంది. అత్యంతాధునికమైన ఏర్‌కండిషన్డ్ గదులున్నాయి. ఏర్ కండిషన్డ్ డైనింగ్ హాలు ఆకర్షణీయంగా రూపొందించాము.

**29-10-78 తేది ఉదయం 9-15 గంటలకు**

ఆం. ప్ర. రెవిన్యూ శాఖామాత్యులు

## శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

ప్రారంభోత్సవం చేస్తున్న 'హొటల్ సింహపురి' సింహపురి సిగలో సిరిమల్లెపువ్వు.
దీన్ని మీరు ఆదరించండి, ఆశీర్వదించండి.

—లియోహొటల్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రై. లి.)
నెల్లూరు.

**Hotel Simhapuri**

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A. P.)